ఇంటర్‌నెట్‌లో
• నవ వెలుగు •
https://epaper.navavelugu.in/
వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు.
ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
98483 35859
email
navavelugu.in

# నవ వెలుగు

ఎడిటర్ : యాల్ల మధు
తెలుగు జాతీయ దినపత్రిక

## విలేకరులు కావలెను

**నవ వెలుగు** దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

98483 35859

: Published at karimnagar, Circulated in: Telangana
ఆదివారం 12-01-2025 సంపుటి : 01, సంచిక : 62
పేజీలు. 8, వెల రూ. 3

### రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు..

# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు




నవ వెలుగు : తెలంగాణలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న కీలక పథకాలను ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. అయితే రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేసేందుకు అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలోనే ఈ అన్ని పథకాల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికారులు పారదర్శకత పాటించాలని సీఎం పేర్కొన్నారు. లబ్ధిదారుల వివరాలను గ్రామ సభల్లో వెల్లడించాలని స్పష్టం చేశారు.
ఈ పథకాలన్నింటికీ లబ్ధిదారులను ఎంపిక చేసి.. ఆ వివరాలను గ్రామాల్లో గ్రామ సభలు.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు, డివిజన్ సభలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ పథకాల కోసం అర్హుల వివరాలు, లబ్ధిదారుల జాబితాను ఆ సభల్లోనే ప్రకటించాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ లోగా అన్ని పథకాల అమలుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని ఇంఛార్జ్ మంత్రుల నేపథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు నిర్వహించాలని వెల్లడించారు. ఈనెల 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు.%ఇక రేషన్ కార్డుల విషయంలో కీలక విషయాలను సీఎం వెల్లడించారు. ఒక వ్యక్తికి ఒకేచోట రేషన్ కార్డు ఉండాలని.. వేర్వేరు ప్రాంతాల్లో ఉండే విధానాన్ని తొలగించాలని పేర్కొన్నారు. మరోవైపు.. వ్యవసాయానికి యోగ్యమైన భూములు అన్నింటికీ రైతు భరోసా పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయం చేయని భూముల జాబితాను ప్రకటించడానికి.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధ్రువీకరించాలని ఆదేశించారు. శు క్రవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించగా.. సీఎం, డిప్యూటీ సీఎం సహా మంత్రులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం.



మల్యాల జనవరి 11 నవ వెలుగు : శారీరక మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని మల్యాలసి నీలం రవి అన్నారు. శనివారం మల్యాల ఎక్స్ రోడ్ వద్ద స్వర్గీయ శ్రీమతి వడ్డేపల్లి అనురాధ గారి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఎం ఎం పి ఎల్ సీజన్-2 నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్,మాజీ సర్పంచ్ మిట్టపెల్లి సుదర్శన్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి,టోర్నమెంట్ స్పాన్సర్స్ శశాంక్, శ్రీనివాస్, నల్లపు మల్లేశం, అగంతపు వంశీ,వీరబత్తిని పృథ్వీరాజ్, బొట్ల ప్రసాద్, బద్దం తిరుపతిరెడ్డి, నేరెళ్ల భూమా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతురాజు శ్రీనివాస్, నులగొండ సురేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు

## ఐ న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.



కమలాపూర్ జనవరి 11 నవ వెలుగు : హనుమకొండ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలోని శనివారం రోజున ప్రముఖ ఐ న్యూస్ ఛానల్ క్యాలెండర్ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఐ న్యూస్ ఛానల్ భవిష్యత్తులో మరింత ప్రజాదరణ పొందాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తవుటం ఝాన్సీరాణి - రవీందర్, వైస్ ఛైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, జమ్మికుంట మున్సిపాలిటీ ఛైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఐ న్యూస్ ఎల్కతుర్తి సెంటర్ రిపోర్టర్ శివాజీ,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.

### బిజెపి మల్యాల మండల నూతన అధ్యక్షుడు గాజుల మల్లేశం.



మల్యాల జనవరి 11 నవ వెలుగు : మల్యాల మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని మల్యాల మండల అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన గాజుల మల్లేశం. అన్నారు. మల్యాల మండలం భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా గాజుల మల్లేశం. ఎన్నికైనట్టుగా శనివారం జిల్లా బిజెపి పార్టీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా గాజుల మల్లేశం మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో మల్యాల మండలంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం మరియు పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. భారతీయ జనతా పార్టీ మల్యాల మండల నూతన అధ్యక్షునిగా నా ఎన్నికకు సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మండల నాయకులకు, జిల్లా నాయకులకు మల్లేశం కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ వీరభద్ర స్వామి చతుత్రింశతి (34) వార్షికోత్సవం.



గంగాధర జనవరి 11 నవ వెలుగు : గంగాధర మండలం నందగిరి కోట్ల నర్సింహులపల్లి గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి చతుత్రింశతి (34) వార్షికోత్సవం ఈనెల 13 తేదీ సోమవారం నుండి 17 తేదీ శుక్రవారం వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 13వ తేదీ సోమవారం గంగా జల సేకరణ, 14న మంగళవారం వేద పట్టణము, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, గణపతి హెూమము, పల్లకి సేవ, 15వ తేదీ బుధవారము రుద్ర, నవగ్రహ హెూమములు, విశేష కుంకుమ పూజ లతో పాటు ఉదయం గం.10.30 ని.లకు స్వామివారిరథోత్సవం, బలిహరణ, 16వ తేదీ గురువారం శ్రీ భద్రకాళీ పూజ, సాయంత్రం గం.5.05 ని.లకు శివ కళ్యాణం, 17వ తేదీ శుక్రవారం ఉదయత్పూర్వం అగ్నిగుండాలు, శ్రీ వీరభద్ర స్వామికి అన్న పూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణలతో 34 వ వార్షికోత్సవం ముగుస్తుందని ఆలయ కమిటీ సమితి నిర్వాహకులు తెలిపారు. ఇట్టి వార్షికోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## సెరినిటీ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.



కీసర జనవరి 11 నవ వెలుగు : నాగారం మున్సిపాలిటీలోని సెరినిటి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతి, సాంపదాయాలను ప్రతి బింబిస్తాయని తెలిపారు. విద్యార్థులలో పండుగల పట్ల అవగాహన కలగాలని ప్రతి పండుగను స్కూల్ నందు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు డూడూ బసవన్న లగా, హరిదాసులగా, స్వామి వివేకానంద వేషదారణలతో, గాలిపటాలు ఎగరేస్తు, బోగి మంటలతో పాఠశాల ప్రాంగణమంతా సందడి సందడిగా సంక్రాంతి శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ నోముల జంగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్రెపల్లెకు బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి

## గర్రెపల్లెలోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన గ్రామస్తులు.





సైదాపూర్ జనవరి 11 నవ వెలుగు : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సోమారం గ్రామ పరిధిలోని గర్రెపల్లికు బస్సు సౌకర్యం కల్పించాలని,బస్సు సౌకర్యం లేకపోవడంతో మోడల్ స్కూల్ విద్యార్థులు,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ యువకుడు దోకిడి తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యంతో పాటు గర్రెపల్లెలోనే రేషన్ బియ్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గ్రామ యువకులు కోరారు.గర్రెపల్లిలో శనివారం విలేకరులతో దోకిడి తిరుపతి మాట్లాడుతూ గతంలో గర్రెపల్లెకు సరైన రోడ్డు నిర్మాణం లేక బస్సు సౌకర్యం కల్పించలేదని,ఇప్పుడు తమ గర్రెపల్లెకు రోడ్డు నిర్మాణంతో పాటు,బ్రిడ్జి నిర్మాణం కూడా జరిగిందని తమకు బస్సు సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని వారు మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.గర్రెపల్లెను నూతన గ్రామ పంచాయతీగా ప్రకటించడం సంతోషంగా ఉందని వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రేషన్ బియ్యం కోసం రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి తీసుకోవాల్సి వస్తుందని,సోమారం పరిధిలోని 4పల్లెలకు ఒక్కరే రేషన్ డీలర్ ఉండడంతో అంత దూరం వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉందన్నారు.మరో డీలర్ ను నియామకం చేసి తమ పల్లెలోనే బియ్యం ఇస్తే అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.వృద్ధాప్యంలో ఉన్నవారు అంత దూరం వెళ్లి బియ్యం తీసుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పోస్ట్ మెన్ పనితీరు చాలా ఇబ్బందిగా మారిందని,తమకు ఏమైనా ఉత్తరాలు వస్తే సోమరంలో ఇస్తున్నాడని దీంతో రోజులు గడుస్తున్న లేటర్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కొడిగాని రాజేశ్వరరావు,కొడగాని కిషన్ రావు,దొకిడి తిరుపతి, తిపిశెట్టి మహేష్,జాల రమేష్, దోకిడి నరేష్,తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.

గంగాధర జనవరి 11 నవ వెలుగు : నేతన్న భరోసా పథకాలను అమలు చేయడాన్ని హర్షిస్తూ గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో గ్రామ వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం, పవర్ లూమ్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత, పవర్ లూమ్స్ కార్మికులు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం చేనేత అభయ హస్తం కింద రూ.168 కోట్లు కేటాయించడం, నేతన్న పొదుపు, నేతన్న భద్రతా పథకం, నేతన్న భరోసా పథకాలను అమలు చేయడాన్ని హర్షిస్తూ గర్శకుర్తి గ్రామ వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం, పవర్ లూమ్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి
క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వస్త్రోత్పత్తి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అలువాల విఠోభ, ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చిందం సత్యనారాయణ, గ్రామ పద్మశాలి సంఘం కోశాధికారి చిందం శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు గుండా రాజేశం, గర్శకుర్తి మాజీ ఎంపీటీసీ చిప్ప లావణ్య- చక్రపాణి, కార్మిక సంఘం అధ్యక్షుడు గడ్డం నారాయణ తో పాటు వస్త్ర ఉత్పత్తి వ్యాపారులు, పద్మశాలి సంఘం నాయకులు, కార్మిక సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.




## ముందస్తు సంక్రాంతి సంబరాలు.



గంగాధర జనవరి 11 నవ వెలుగు : గంగాధర మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థినీలు ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మధురానగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హై స్కూల్, సాయి విన్నర్స్ ఎడ్జ్ హై స్కూల్, లక్ష్మీదేవి పల్లి గ్రామంలోని నరేంద్ర విద్యాలయం, మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయం లలో విద్యార్థినిలు ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయినీలు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి, చిన్నారులు హరిదాసు వేషధారణలతో, అనంతరం భోగి మంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీలు రకరకాల పూలతో, గొబ్బెమ్మలతో, పలు రకాల రంగులతో రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్ మాట్లాడుతూ విద్యార్థులకు పండగ శు భాకాంక్షలు తెలిపి విద్యార్థులు ,తల్లిదండ్రులు ఆయురారోగ్యాలతో ఉండాలని, సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ అన్ని పండుగలను ఇలాగే ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. తదుపరి భోగి మంటలు వేసి రంగవల్లులో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్స్ పర్రెమ్ లక్ష్మారెడ్డి, చిప్ప వీరేశం, తొర్రి కొండ మల్లయ్య,డైరెక్టర్స్ అనంతరెడ్డి, వీరనర్సయ్య, ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, రాజేశం, ఉషారాణి,నర్సింగా రావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.